క్లుప్తంగా

అయ్యప్ప పడిపూజ

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని అయ్యప్ప భక్తుడు చిన్నమల్లేశం నివాసంలో శుక్రవారం అయ్యప్ప పడిపూజ మహోత్సవం నిర్వహించారు. గురుస్వామి పిసుపాటి పాపారావు ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

కడెం: మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో పంటలను శుక్రవారం ఏవో సంధ్యారాణి పరిశీలించారు. అనంతరం రైతులకు వ్యవసాయశాఖ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ కీర్తన, తదితరులు ఉన్నారు.

ధనుర్మాస పూజలు



మంగళహారతులతో భక్తులు

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలోని శ్రీలక్ష్మి వేంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం మహిళలు మంగళహారతులతో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు విజయ్‌స్వామి భక్తులకు ధనుర్మాస విశిష్టతను వివరించి ప్రసాదం అందించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ఖానాపూర్: మండలంలోని సేవానాయక్‌తండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఉపయోగించే అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ప్రతి నెలా చిన్నారుల ఎత్తు, బరువుల వివరాలను ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. పిల్లలకు ఆట, పాటలు కథలతో బోధన చేపట్టాలని పేర్కొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవం



ఆలయానికి వెళ్తున్న గ్రామస్తులు

భైంసారూరల్: మండలంలోని పేండ్‌పెల్లి గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ రెండో వార్షికోత్సవం నిర్వహించారు. శుక్రవారం గ్రామస్తులు భజాభజంత్రీలు, మంగళహారతులతో ఆలయానికి చేరుకొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వీడీసీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ముగింపు సభ జయప్రదం చేయాలి

ఖానాపూర్: హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద ఈనెల 8న జరిగే బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర ముగింపు సభను జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శివాజీగౌడ్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిసెంబర్ 2న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నుంచి ప్రారంభమైన పోరుయాత్ర 33 జిల్లాల్లోని 80 నియోజకవర్గాల్లో 36 రోజుల్లో పూర్తి చేసుకుందన్నారు. ఇందిరాపార్క్ వద్ద ఉదయం 11గంటలకు జరిగే ముగింపు సభకు బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఐడీసీ చైర్మన్‌కు సన్మానం

లక్ష్మణచాంద: రాష్ట్ర ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారిని గల్ఫ్ బాధితుల సంఘం సభ్యులు సన్మానించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శుక్రవారం వారిని జిల్లా గల్ఫ్ బాధితుల అధ్యక్షులు సాయేందర్, కిషన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మేదరి సంఘం ఆధ్వర్యంలో

ఖానాపూర్: ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వేణుగోపాలచారిని మహేంద్ర(మేదరి) సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మదిరె సత్యనారాయణ, దశరథ్, నాయకులు పోషాద్రి, నాగరాజు ఉన్నారు.

'పీఎంశ్రీ'కి గురుకులం ఎంపిక

సారంగాపూర్: మండలంలోని జామ్ గ్రామంలోని సాంఘీక సంక్షేమశాఖ బాలికల గురుకుల విద్యాలయం పీఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకానికి ఎంపికైనట్లు బీరవెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం, కంకెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ తెలిపారు. ఈసందర్భంగా వారు శుక్రవారం పాఠశాల పరిసరాలను పరిశీలించి ప్రిన్సిపాల్ రమాకల్యాణితో మాట్లాడారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. తమ పాఠశాల పీఎం శ్రీ పథకానికి ఎంపికవడంపై గురుకులం సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మొహాళలో సౌకర్యాలేవి?

- మురుగుకాల్వలు, వీధిదీపాలు లేక ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న ప్రజలు



నిరుపయోగంగా చేతిపంపు



రోడ్డు పక్కన కానరాని డ్రెయినేజీలు

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి పంచాయతీ పరిధిలోని మొహాళ గ్రామంలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ఇక్కడ ఆరు, ఏడు, ఎనిమిది వార్డులుండగా సుమారు 500 వరకు జనాభా జీవనం సాగిస్తున్నారు. మొహాళ గ్రామాన్ని 1981లో ఎస్సారెస్పీ ముంపు ప్రాంతంగా గుర్తించారు. దీంతో అధికారులు చూపిన భూముల్లో ఇక్కడి ప్రజలు తమ ఇళ్లను నిర్మించుకున్నారు. ఇక్కడ రేషన్ దుకాణం లేకపోవడంతో మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి పంచగుడి నుంచి సరుకులు తెచ్చుకుంటున్నారు. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో మురుగుకాల్వలు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడికక్కడ బురద నిలిచి దోమలు వృద్ధి చెందుతుండటంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

కానరాని వీధిదీపాలు, వేలాడుతున్న తీగలు..

గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడంతో బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. కుక్కల బెడద సైతం ఉంది. మరోవైపు వీధుల్లో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా కన్పిస్తున్నాయని.. అవసరమైన చోట స్తంభాలు ఏర్పాటు చేసి తీగలు సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అందని భగీరథ నీరు..

గ్రామంలో తాగునీటికి అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ వేసి నల్లాలు బిగించినా తమ ఇళ్లకు నీరు రావడం లేదని పేర్కొంటున్నారు. మరోవైపు భగీరథ కాంట్రాక్టర్ పైపులైన్ వేసే సమయంలో ఇష్టానుసారంగా గుంతలు తవ్వి వదిలేశారని.. దీంతో రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

దశల వారీగా మొహాళ గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతాం. ఆరు, ఏడు వార్డుల్లో డ్రెయినేజీలు శుభ్రం చేయించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశిస్తాం. నిధులు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– సల్మాన్‌రాజ్, ఇన్‌చార్జి ఎంపీడీవో

రోడ్లపైనే మురికి నీరు



గ్రామంలో మురికి కాలువలు, సీసీరోడ్లు లేవు. ఇళ్లలో వినియోగించిన నీరంతా జనవాసాల్లో నిలుస్తోంది.రోడ్లు పలుచోట్ల దెబ్బతిన్నాయి. మరమ్మతులు చేపట్టడం లేదు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

–దండె రమేశ్, గ్రామస్తుడు

వీధిదీపాలు అమర్చాలి



వీధుల్లో వీధిదీపాలు లేకపోవడంతో రాత్రి ఇబ్బందులు పడుతున్నాం. చాలా చోట్ల డ్రెయినేజీలు, సీసీరోడ్లు నిర్మించలేదు. దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

– వినేశ్, గ్రామస్తుడు

అటెన్షన్ ప్లీజ్.. కాలువ గండి పూడ్చరూ



లక్ష్మణచాంద: మండలంలోని బాబాపూర్ సమీపంలో కనకాపూర్ వాగు లక్ష్మణచాంద ఆనకట్టపై కుడి కాలువకు పొట్టపెల్లి(కె) సమీపంలో గండి పడింది. దీంతో నీరంతా దిగువకు వెళ్లకుండా పొలాల్లోకి వెళ్తోంది. నాట్ల సమయం కావడంతో అధికారులు గండి పూడ్చివేయాలని రైతులు కోరుతున్నారు. ప్రశ్నించాల్సిన అధికారి: మధుకర్, ఇరిగేషన్ ఏఈ, ఫోన్: 9985795946

అభివృద్ధి పనులకు భూమిపూజ



శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: పట్టణంలోని 5, 6 వార్డుల పరిధిలో రూ.14లక్షలతో చేపట్టే శ్మశానవాటిక ప్రహరీ, గేట్ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కృష్ణ, రాము, కౌన్సిలర్ చందూలాల్, నాయకులు సాహెబ్‌రావ్, తదితరులున్నారు. అంతకుముందు ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు.

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తన నివాసంలో శుక్రవారం పీఆర్టీయూ నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారావు, సభ్యులు పి.గజ్జారాం, సయ్యద్ అన్సార్, మల్లారెడ్డి, వందన, గోపాల్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- అర్ధంతరంగా నిలిచిన లోకేశ్వరం మండల సమావేశం



నిరసన తెలుపుతున్న సర్పంచులు

లోకేశ్వరం: గ్రామపంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తమకు వెంటనే చెల్లించాలని ఆయా గ్రామాల సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో లోకేశ్వరం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బి.లలిత అధ్యక్షతన నిర్వహించారు. వైద్యాధికారి సందీప్ నివేదిక చదువుతుండగా సర్పంచులు ఒక్కసారిగా లేచి బిల్లులు చెల్లించాలని.. సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు భుజంగ్‌రావు, సర్పంచులు ముత్తగౌడ్, వెంకట్‌రావు, ఎల్లన్న, నరేశ్, రమణారెడ్డి పోడియం ముందు కింద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సల్మాన్‌రాజ్ మాట్లాడుతూ బిల్లులు వచ్చేలా చూస్తామనడంతో నిరసన విరమించారు.

అసంపూర్తి నివేదికలపై ఆగ్రహం..

ఈజీఎస్ ఏపీవో జగన్నాథ్, మత్స్యశాఖ అధికారి గయాజొద్దీన్, పశువైద్యశాఖ, విద్యుత్ అధికారులు అడిగిన వివరాలు చెప్పకపోవడం, అసంపూర్తి నివేదికలు తీసుకురావడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశం అర్ధాంతరంగా నిలిపివేసి సభ నుంచి సభ్యులు వెళ్లిపోయారు.

మత్స్యశాఖ అధికారి గయాజొద్దీన్‌ను గైర్హాజరు కింద పరిగణించి సభ నుంచి వెళ్లి పోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. వచ్చే సమావేశంలో ప్రతి అధికారి పూర్తిస్థాయి నివేదికలతో రావాలని సభ్యులు కోరారు. అంతకుముందు నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక రమణను సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ, తహసీల్దార్ సరిత తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు

లోకేశ్వరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఈవోపీఆర్డీ సల్మాన్‌రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో పని చేసిన దేవేందర్‌రెడ్డి బదిలీపై కుంటాలకు వెళ్లారు. ఎంపీపీ లలిత, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, సర్పంచ్ ముత్తగౌడ్, భోజన్న, ప్రశాంత్ పాల్గొన్నారు.

కుంటాల ఎంపీడీవోగా దేవేందర్‌రెడ్డి

కుంటాల : కుంటాల ఎంపీడీవోగా దేవేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వారిని స్థానిక సర్పంచ్ సమత, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, కార్యదర్శి రాజబాపు, నాయకులు సన్మానించారు.

లక్ష్మణచాంద ఎంపీడీవోగా మోహన్

లక్ష్మణచాంద: లక్ష్మణచాంద మండల ఎంపీడీవోగా మోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన శేఖర్ బదిలీపై కుభీర్ వెళ్లాడు. దిలావర్‌పూర్ ఎంపీడీవోగా పని చేసిన మోహన్ లక్ష్మణచాందకు బదిలీపై వచ్చారు. దీంతో శుక్రవారం ఆయనకు ఎంపీపీ పద్మ, జెడ్పీటీసీ రాజేశ్వర్ సిబ్బంది స్వాగతం పలికారు. తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీవో నసీరుద్దీన్, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేష్, ఎస్సై రాహుల్ గైక్వాడ్, ఎంపీటీసీ గణేశ్ పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి



నర్సాపూర్(జి)లో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ.. బూత్‌స్థాయిలో పార్టీ బలోపేతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ ఖానాపూర్ అసెంబ్లీ పాలక్ బొమ్మె శ్రీరాంచక్రవర్తి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీఎంరావ్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌ల్లో పార్టీ నాయకులతో జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. జేపీ నడ్డా నిర్వహించే వర్చువల్ సమావేశం జయప్రదం చేయాలని కోరారు. అసెంబ్లీ ప్రభారి నీలం రాజు, అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, పెంబి జెడ్పీటీసీ జానుబాయి, సుధాకర్, అనిల్‌రావు, గోపాల్‌రెడ్డి, మనోజ్, శ్రీధర్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ హాలులో జరిగే వర్చువల్ మీటింగ్ విజయవంతం చేయాలని నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ శక్తి కేంద్ర ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, ప్రధాన కార్యదర్శి శేఖర్, పలువురు నాయకులు నరేందర్, నవీన్, రవీందర్, రవి, చందు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

దివ్యాంగ విద్యార్థుల సర్వే

కుంటాల : డీఈవో ఆదేశాల మేరకు కుంటాల భవిత కేంద్రం ఆధ్వర్యంలో బడిబయట ఉన్న దివ్యాంగులైన విద్యార్థులను గుర్తించేందుకు శుక్రవారం సర్వే ప్రారంభించారు. ఈనెల18వరకు సర్వే నిర్వహించి 18ఏళ్లలోపున్న దివ్యాంగుల వివరాలు నమోదు చేస్తామని ఐఈఆర్‌టీ శంకర్ వివరించారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

లక్ష్మణచాంద: సోన్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. శ్రీసాయి సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో న్యాయవాది మధుసూదన్‌రావు మాట్లాడారు. ఇంటర్‌లో తీసుకోవాల్సిన గ్రూపులను వివరించారు. ఇందులో ప్రధానోపాధ్యాయుడు గజ్జారాం, ఉపాధ్యాయుడు రవికాంత్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్‌రూరల్: తెలంగాణ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీనియర్ అధ్యాపకులు చంద్రకుమార్ ఆవిష్కరించారు. ఇందులో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీజీరెడ్డి, జిల్లా అధ్యక్షుడు అజయ్, నిర్మల్ యూనిట్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాలభారతి ఏర్పాటు

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో శుక్రవారం బాలభారతి ఏర్పాటు చేసినట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. విద్యార్థుల సమస్యలను ఉపాధ్యాయులు, ప్రబంధకారిణి దృష్టికి తీసుకొస్తారని పేర్కొన్నారు. ప్రబంధకారిణి సభ్యులు ఉన్నారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేద్దాం

- మండల కేంద్రాల్లో అవగాహన కల్పించిన అధికారులు
- నిర్వహణ ఏర్పాట్లు చేయాలని సూచన



మాట్లాడుతున్న భైంసా తహసీల్దార్ చంద్రశేఖర్



మాట్లాడుతున్న సారంగపూర్ ఎంపీపీ మహిపాల్

భైంసారూరల్: ఈనెల 18 నుంచి నిర్వహించే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భైంసా మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు కంటివెలుగుపై అవగాహన కల్పించారు. వైద్యుల వద్ద కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, మహాగాం పీహెచ్‌సీ వైద్యులు శ్రీకాంత్, ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

తానూరు: మండల పరిషత్ కార్యాలయంలో కంటివెలుగుపై అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ చంద్రకాంత్, ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, తహసీల్దార్ వెంకట్‌రమణ, బాశెట్టి రాజన్న, సిబ్బంది ఉన్నారు.

సారంగపూర్: కంటివెలుగు కార్యక్రమాన్ని పాలకులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్వాడీ, ఆశాకార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. 18ఏళ్లు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: కంటివెలుగును పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ సరిత అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కంటివెలుగుపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఏప్రిల్ 12 వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఎంపీడీవో సల్మాన్‌రాజు, వైద్యులు సందీప్, ఎంపీపీ లలిత, జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్, రత్నాకర్‌రావు తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కంటివెలుగుపై ఎంపీడీఓ అల్లాడి వనజ సమీక్ష నిర్వహించారు. ఈనెల 18 నుంచి వందరోజులు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఎస్సై గీత, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ లక్ష్మీ, కుస్లీ ఎంపీటీసీ మంగుబాయి పాల్గొన్నారు.

ముధోల్: స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో తహసీల్దార్ శ్యాంసుందర్ కంటివెలుగుపై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో సురేష్‌బాబు, వైద్యుడు ఆకాష్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండల పరిషత్తు కార్యాలయంలో కంటివెలుగుపై ఎంపీపీ సింగరి కిషన్ సమీక్ష నిర్వహించారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ రాజునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని తన చాంబర్‌లో ఎంపీపీ అడ్వాల పద్మ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు, పాలకులు వైద్యశాఖ సిబ్బందికి సహకరించాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వర్, తహసీల్దార్ కవితారెడ్డి, ఎంపీడీవో మోహన్, వైద్యుడు శ్రీకాంత్, ఎంపీవో నసీరుద్దీన్, ఎంపీటీసీ గణేష్, ఎస్సై రాహుల్ గైక్వాడ్, సీరాజ్, రమేష్, గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అలెగ్జాండర్ అధ్యక్షతన కంటివెలుగుపై అవగాహన కల్పించగా ఎంపీడీవో లింబాద్రి పాల్గొని మాట్లాడారు. డాక్టర్ అనిల్, ఎస్సై రాజు, ఎంపీవో వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కుంటాల : పద్దెనిమిది ఏళ్లలోపున్న వారికి కంటి పరీక్షలు నిర్వహించాలని ఎంపీపీ గజ్జారాం పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, తహసీల్దార్ కలీం, శృతిరెడ్డి, ఎంపీవో రహీం పాల్గొన్నారు.

ఖానాపూర్: రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ మల్లేశ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎంపీపీ మోహిద్, వైస్ఎంపీపీ వాల్‌సింగ్, తహసీల్దార్ రాజమోహన్, సీఐ అజయ్‌బాబు, ఎస్సై శంకర్, ఎంపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేత



ఖానాపూర్‌లో వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



లక్ష్మణచాంద తహసీల్దార్ కార్యాలయం వద్ద..

ఖానాపూర్: స్కీం వర్కర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డీటీ ఫారుక్‌కు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ, ఆశాలు, మధ్యాహ్న భోజన, ఉపాధి విభాగాల్లో పని చేస్తున్న స్కీం వర్కర్లను చట్ట పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రజిత, గంగాధర్, త్రివేణి, సంధ్య ఉన్నారు.

నర్సాపూర్(జి): తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్కీం వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఐసీడీఎస్, ఎండీఎంఎస్, ఎన్‌హెచ్‌ఎం తదితర స్కీంల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల మండల అధ్యక్షురాలు బి.గంగామణి, జ్యోతి, గంగవ్వ పాల్గొన్నారు.

సారంగపూర్: తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. అంగన్వాడీల సంఘం నాయకులు స్వరూప మాట్లాడారు. ఆందోళనకు జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి మద్దతు తెలిపారు. మంత్రి అల్లోల దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని పేర్కొన్నారు.

లక్ష్మణచాంద: స్కీం వర్కర్ల హక్కుల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ కార్మికులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సభ్యులు వెంకటలక్ష్మి, వరలక్ష్మి, సునిత, శారద పాల్గొన్నారు.

కుంటాల : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశవర్కర్లు తహసీల్దార్ కార్యాలయంలో డీటీ శేఖర్, ఆర్ఐ విజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంద్రమాల, ఉమా, గంగామణి, సుజాత పాల్గొన్నారు.

దస్తురాబాద్: స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజమణి, శైలజ, శశికళ, లక్ష్మీ, రత్నమాల పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

భైంసాటౌన్: క్షేత్ర సందర్శనలో భాగంగా పట్టణంలోని పులేనగర్ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం సిరాల గ్రామంలో వ్యవసాయ భూములు పరిశీలించారు. నేలలు, పంటల రకాలు, నీటి సదుపాయం, పంటలు, సందీప్ సేంద్రియ వ్యవసాయంలో పండిస్తున్న పంటల వివరాలను తెలుసుకున్నారు.

పాఠశాల సందర్శన

భైంసారూరల్: మండలంలోని చింతల్‌బోరి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం నోడల్ అధికారి వినోద్ సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించి విద్యార్థుల హాజరు శాతం, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. వారి వెంట మిర్జాపూర్ పీజీ హెచ్‌ఎం విద్యాధర్, ఉపాధ్యాయులు కృష్ణ తదితరులు ఉన్నారు.